# ఆత్మీయత మేల్కొంది

ఈ రచన ఉన్నదున్నట్లు ప్రచురించడానికో ముఖ్య కారణముంది. దయచేసి పాఠకులు ఈరచన చదివి ఖచ్చితమైన అభిప్రాయం తెలుప గోరుతున్నాం. వచ్చేసంచికలో అవి ప్రచురించి-మా కారణం తెలియ చేస్తాం.

— ఎడిటర్.

చెందుకు....

ఇన్నాల్లు నా మనసులో పడుతున్న భాదను మీకు చెబుతున్నాను. సాంతం చదివి ఆర్థం చేసుకోండి.

ఆ రోజు మీకు. నాకు జరిగిన సంభాషణ కేవలం నా కోపం. అవివేకంవల్లనే జరిగింది. మీరు అమ్మతో అన్నమాటలు తప్పుగానే వున్నాయి. నా అభిమానాన్ని మీరు మరో విధంగా ఆర్థం చేసుకొన్నరు. నేను కొంచెం పరిచయం కల్గితే చాలు. వాల్లు ఎవరైనది పట్టించుకోకుండ. చనువుగా మాట్లాడను. అది నా స్వభావం. కాని మీ వద్ద ఇంక ఎక్కువ చనువు ప్రదర్శించాను. అందుకే మీరు అపార్థం చేసుకున్నరేమో? మీరు ఒక మారు మాటల మద్యలో అన్నరు గుర్తుందా? వయసకు నాకు మీరు అన్న అవుతారని. అప్పటినుండి నేను మిమ్మల్ని అన్న అనే దృష్ఠితోనే చూశాను. కాని నన్ను మీరు వేరె విదంగ ఆర్థం చేసుకున్నరు.

నీకు నా అనారోగ్యం విషయంగ తెల్సికూడ. నన్ను నీ జీ వి త బాగ స్వామిగ చేసుకుంటనందుకు మిమ్మల్ని అభినందించకుండ ఉండలేకపోతున్నాను. నా అంతరాత్మలో మీ మీదా కల్గిన ఆత్మీయత బావాన్ని మాత్రం ఈ విషయంలో కాదనక తప్పదనిపించి నేని

“భాస్కర్”

నిర్ణయాని కొచ్చాను. మీ మాట కాదనందుకు క్షేమించండి.

నా కల్ల చీకటిని తొలగించి అన్న అనే ఆత్మీయత బావనాన్ని ప్రసాదించి. నా కల్లు తెరిపించిన మీరె నన్నిల అర్థం చేసుకున్నరంతే ఇందులో నాతప్పేకుడ లేకపోలేదు. మన మద్యలో జరిగిన గత సంఘటనలను మరచిపొండి. ఆ రోజు జరిగినా మన సంభాషణ పొరపాట్లను తిరిగి మీతో చెప్పె అవకాశం లేక. నేను మీకి ఉత్తరం ద్వార తెలియపరుస్తున్నను. ఇప్పుడు నన్ను మీరు అర్థం చేసుకొనే ఉంటారు. ఇక మీ ఇష్టం. నాలోన జరిగిన సంఘర్షణ మీకు తెలుపుచున్నాను. ఇప్పుడు నాకు సగం బాధ పోయింది. ఇది అర్థం చేసుకొన్ని మీరు నన్ను అభిమానించే అన్నగానే మా ఇంటికి రావాలి. అలాగే వస్తరని అశిస్తాను. ఏందుకంటరా? మీలో ఆ బావం ముందుందేకదా. మద్య కలిగింది మద్యలోనే వదులుతుంది. మల్లి ముందటి చెందుగా వస్తె మిమ్మల్ని సంతోషంగా అవ్వానిస్తాను. ఇక మా ఇంటికి రావటమనేది మీ నిర్ణయపై ఉంది.

రూప....

లెటరు ఒకటికి రెండుసార్లు చదివిన నేను బారంగ శ్వాసవదలి. గత సంఘటన లోక్కసారి నేమరు వేసుకొన్నను.

ప్రపదంగా నేను ఆమెను సెంట్రల్ పోస్టపీస్‌లో చూడటం జరిగింది. మొదటి చూపులలోనే అకర్షింపబడ్డ ఆమె రూపం నాలో చెరగని ముద్రవేసింది. అలగే కన్నిర్పకుండ చూడసాగను. ఆవిడ నా చూపులను గమనించినట్టుంది. మొదటి సారిగా మామూలుగా చూసి ఊరుకున్న. పదే పదే నా చూపులు అమెపైన కేంద్రికరించి చూడటంతో నా గూర్చి ఏమనుకుందో 'రౌడి వేదవని – బజారు మనిష'ని-అయిన చూడకుండ ఉండలేక పోయాను.

ఆమె ఎవరికో అడ్రస్ రాస్తున్నట్టుంది పోస్ట్‌చేయూడానికి. అప్రమత్తంగా క్రీగంట నన్ను చూసింది. ఆ చూపుల్లో ఏదో కాంతి నన్ను అతిధునిల అవ్వానిస్తున్నటు అనిపించింది. 'ఎంత అదృష్టమో నా జన్న పావనమై సమయం అనన్నం మైద' నుకొన్నను. అడ్రస్‌రాస్తున్న అమె ఒక్కసారిగా అగిపోయింది. పెన్నులో ఇంక్ అయిపోయినట్టుంది. మనస్సులో విసుక్కుంటు'ఏమిచెయ్య'లనేసమయాన. అలస్యయం చేయకుండ ఆమెకు చేయివై అడకుండనే నా పెన్ను అందించాను. ఏమనుకుందో ఏమో మౌనంగా తీసుకొంది విదిలేదన్నట్టుగా.

"థ్యాంక్స్"అంది అడ్రస్ రాసి ఇస్తూ

"నో మెనిషన్స్" అంటు వినయపూర్వకంగా నా పెన్ను అందుకొన్నను. ఆమె నాతో ఇక ఏమి మాట్లాడకుండ వెళ్ళిపోయింది. అమె (నన్ను పలకరించిన) మాట్లడిన మాటలను బట్టి అమెకు గర్వం లేదనిపించింది. వెల్తు వెల్తు ఆమె అగి ఒకసారి వెనక్కు చూ సే స రి కి వెంబదే వెళ్లి.

"పిలిచరా"అన్నాను.కాదనితెల్సికూడ.

మనసులో ఏమి ఊహించుకొందు. దయతలచిన దేవతల. వరమొనగే శాంత మూర్తిల. మాట మాత్రం జారలేదు.

అమె పెదవులపై చిరునవ్వు నాట్య మాడంది. ఆ చిరునవ్వులే నా హృద యంలో వేయి వేనువుల రాగమై, మది లోన ప్రేమవీణను మీటినట్టనిపించింది.

ఉత్తరం పోస్ట్‌చేసి సర. సరి వెళ్లి పోతుంది. ఏమి చెయాలో తెలియని పరి స్థితిలో అమె కనుమరుగ ఏంత వరకు చూస్తు నిలుచుండి పోయాను.

ఆ సంఘటన జరిగిన వారం రోజుల తరువాత. ఒకరోజు మ్యాట్నీ షో వెళ్ళిన నాకు ఆమె అగుపించేసరికి. వారం రోజులుగా ఆమె రూపాన్ని ఆరాదిస్తున్న నా మనస్సుకు కనిపించేసరికి ఆనందాన్ని కల్గించి. ఆమెవెంటనే వస్తున్న అమ్మను చూడటంతో ఇంక ఆచ్చర్యపోయాను. చేరువవుతున్న ఆమె నన్ను చూసి గుర్తు పట్టినట్టుంది. నేను అమెవస్తున్న వంకే చూస్తున్న నాకు.

"బాబు చెందు ఈ మద్యలో అగు పించటమేలేదు. అంత కుల సేనా" అన్న అమ్మ మాటలకు తేరుకుని.

"అబ్బే....ఆంత కులాసే" అన్నను తడపాటును సర్దుకుంటు. (కప్పిపుచు కొనే ప్రయాత్నంచేస్తు)

"ఫ్రెండ్స్ ఎవరైన వచ్చరా. ఒంట రిగా వచ్చవా బాబు" అడిగింది.

"ఒంటిగానే" అన్నను సమదాన పూర్వకంగా.

"అయితే ఇంకేము.మూడు టిక్కెట్లు తీస్కొ రూప" అంది. నేను వద్దని వారించే మాటలను వినుపించుకోకుండనే.

అంతలోనేఏదోజ్ఞాపకంవచ్చినదానిలా.

"అరే మరిచే పోయాను. బాబు చెందు....అమ్మాయిని పరిచయం చేయా లేదుకదు .... మా అమ్మాయి రూప" అంటు ఆమెను నాకు పరిచయు చేసింది. టికెట్లు తీసుకోడానికి వెల్తున్న రూప అగి ఒకసారి నా కల్లలోకి చూసి-కృతజ్ఞాత పూర్వకంగా చేతులు జోడిచింది.

అమ్మ అల పరిచయం చేసేసరికి. భూమి ఆకాశం బద్దలైనట్టనిపించింది ఒక్కసారిగా. శరవేగంతో పరిగెడు చున్న నా కోర్కెలు. వెనక్కి తిరిగి స్వారి చేస్తున్నట్టనిపించింది. అలోచనలో నుండి తేరుకుని. ఆమెకు ప్రతి నమ స్కరం చేశాను బుద్దిమంతుడిలా.

నా చూపుల్లలోనినుండి దృష్టినురల్చ కొని వెల్తున్న ఆమె చూపులు నాలో ఏదో ఆప్యాయతను, అనురాగాన్ని చోటు చేసుకొన్నటనిపించింది. రూప టికెట్లు తీసుకోచ్చింది. ఆమె అల టికెట్లు తీసు కొచ్చెసరికి ఏందుకో నా ఆత్మభిమానం దెబ్బతిన్నట్టనిపించింది.

"పదబాబు" అన్న అమ్మమాటలకు. మౌనంగా వాల్లకి వారిని అనుసరించను. అల వారి వెంట వెల్తున్న నాకు ఏదో కోత్త అనుభూతిని కల్గించింది. ముగ్గురం ప్రక్క ప్రక్కగానే కూర్చున్నం. ఇంక మేము వెల్లెసరికి న్యూస్ స్టార్ట్ కాలేదు.

"ఇన్ని రోజులు రూప సిటిలో కాలేజి చేసి ఈ మధ్యలోనే ఇక్కడకు వచ్చిం దం"ది అమ్మ. నేను "వా.." అన్ననే కానినా ఆలోచనలు ఎక్కడో ఉన్నయి. ఇంత చెబుతున్న అమ్మ ఎవరో చెప్పటం ముఖ్యమనుకుంటను.

అమ్మ నాకు దగ్గరి సంభందం.... చుట్టరికం కాకపోయిన. నేను ఇంటర్

జగత్యాల్ చదువుచున రోజులో మా కాలేజిలోనే లెక్చరర్‌గా పనిచేసెది. ఆ పరిచయాన్ని నేను ఎప్పుడు అమ్మను అమ్మ అనే పిలిచేవాన్ని. కొన్ని రోజులకు అమ్మ ట్రాన్‌పర్‌వల్ల ఊరు మారటంతో. మా మద్యకాలంలో కొంత దూరమైన. తిరిగి నాన్నగారికి ట్రాన్‌పర్ కరీంనగర్‌కావటంవల్ల. అక్కడే అమ్మ తిరిగి కలవటం జరిగింది. అమ్మ విషయంగ నాకు ఇంతే పరిచయం ఉన్న నేను ఎప్పుడు. ఆమె వ్యక్తిగత విషయాలలోను తెల్సుకోడానికిగాని. వారింటికి ఇప్పటివరకు వెళ్లడంకాని జరగలేదు. ఎప్పుడైన బజార్లు అగుపిస్తే మాత్రం ఆప్యాయతగా పలకరించెది.

పరుగెడుతున్న నా బుర్రలో రూప విషయంగ ఆలోచించడంతోనే. ఆట ఎప్పుడు విడుదలైందో కూడ తెలియ లేదు. బెలు మ్రోగటంతో ఈ లోకంలోకి వచ్చిన నేను "ఆరే పిక్చర్ అయి పోయాదే" అనుకుంటు అందరిం హాలు బయటకు వచ్చాం.

"ఏందుకు మరి అల ఉన్నారు. తల నోప్పా" అడిగింది రూప.

మే మిద్దరం కల్సి జంటగా తిరగటన్ని చూసిన తెల్సిన మిత్రులు "ఎవర్రా ఆ అమ్మాయి చాల అందంగా ఉంది ప్రేమిస్తున్నవా. పెళ్ళి చేసుకొంటవా" అనే మాటలు వినబడటంతో. నా మనస్సులో ఏప్పుడో దాగిన కోర్కెలకు వారి – మాటలు నా మనస్సు దారి మళ్లించయి.

ఒక రోజు రూప వాల్ల అమ్మ తన లోని సందేహాన్ని నా ముందు పెట్టి నా అలోచనలకు నాంది పలికినట్టనిపించయి.

"రూపను పెళ్ళి చేసుకొంటవా బాబు" అన్న అమ్మ మాటలకు. రూప మనస్సులోని బావాలను అర్ధం చేసుకోకుండనే.

"వా" అనటంతో. నా అంగికారం రూప హ్రాదయంపై బలమైన దెబ్బతీసి నన్ను "ఏకిభవించలేక.. కాదని చెప్పలేక ఒక రోజు మా ఇద్దరి మద్య జరిగిన సంబాషనలలో. రూపనన్ను పెళ్ళిచేసుకోడానికి అయిష్టన్ని తెలిపి సరికి.తిరిగి ఇక వారింటికి వెల్లలేక పోయాను.

అలోచనలనుండి తెరుకొని. ఎటరు వంక చూశాను.

ఇది చదివి అర్ధంచేసుకొని. నన్ను అభిమానించే అన్నగానే మా ఇంటికి రావాలి. అలాగే వస్తారాని ఆశిస్తాను. ఏందుకంటరా మీలో ఆ బావాం ముందుందే కదా? మద్య కల్గింది మద్య లోనే వములుతుంది. మల్లి మొదటి చెందుగానే వస్తి. మిమ్మల్ని సంతోషంగా ఆహ్వానిస్తాను. ఇక మా ఇంటికి రావటమనేది మీ నిర్నాయముపై ఉంది.

.... ....

రూప

రూప చివరా వ్రాసిన పదాలు నా గుండెల్లో మారు మ్రోగినట్టనిపించింది. నేనురూపపైన తీసుకొన్న నిర్నాయానికి. నా స్వార్ధన్ని గుర్తుతెచ్చి. మానాసికంగా నేనెంత పతనమయ్యానో గుర్తుకో తెచ్చాయి. వయసులో నా కన్న చిన్నదే అయిన రూప అన్నింటిలోను వెయ్యిరేట్లు గోప్పదని పించింది. బరువుగా నిటుర్పు విడిచి రూప చనువును. ఆత్మీయతను అపర్ధం చేసుకున్న నా 'ఆత్మభిమానికి నోచ్చుకుని. రూప ఇంటి వైపు చయలుదేరాను. *